క్లుప్తంగా

విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం



డిచ్‌పల్లి: విద్యారంగాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం విస్మరించి, సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంజలి, రఘురాం పేర్కొన్నారు. డిచ్‌పల్లి ఏఐఎస్‌ఎఫ్ మండల కమిటీ సమావేశంలో శుక్రవారం వారు మాట్లాడారు. విద్యావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేసీఆర్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నాయకులు క్రాంతి, దినేష్, నవీన్‌కృష్ణ, రాహుల్, రాకేష్, సిద్ధార్థ, అరవింద్, శరణ్య, రక్షిత, కీర్తి ఉన్నారు.

ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలి



సిరికొండ: బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల్లో ముదిరాజ్‌లకు ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదని, రాష్ట్రంలో ముదిరాజ్‌ల జనాభా ప్రకారం 20 అసెంబ్లీ, 3ఎంపీ టికెట్లు ఇవ్వాలని ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడు కుందేళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ అధికంగా ముదిరాజ్‌లకు టికెట్లు కేటాయిస్తే ఆ పార్టీకే మద్దతిస్తామని తెలిపారు. నర్సింగ్, నిమ్మల భాస్కర్, అశోక్, రాకేష్, భాస్కర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

చెరువు కబ్జాపై విచారణ చేపట్టాలి

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఖిల్లా ప్రాంతంలోగల బొడ్డెమ్మ చెరువు కబ్జాపై విచారణ చేయాలని ఇరిగేషన్ ఏఈ నర్సయ్యకు కాంగ్రెస్ మైనారిటీ నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. సర్వేనంబర్ 2358లో 28ఎకరాలు ఉండగా, 90శాతం పైగా కబ్జాకు గురైందన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేయాలన్నారు. అంతకుముందు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు కబ్జాపై విన్నవించారు. నాయకులు సయ్యద్‌ఖైసర్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపునివ్వాలి

నిజామాబాద్‌నాగారం: తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సీఎం కేసీఆర్ సరైన గుర్తింపు ఇవ్వాలని జ్ఞానరత్న అవార్డు గ్రహీత పండిత్ కిషన్‌రావు దేశ్‌పాండే పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో మాండలిక పాటల రూపంలో ప్రజలను ఉద్యమవైపు ఆకర్షించే విధంగా కవులు, కళాకారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ వెంటనే నిర్వహించాలి

ఖలీల్‌వాడి: రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్వహించిన టెట్ పరీక్షలో అర్హత పొందిన వారితో వెంటనే డీఎస్సీ నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నాయని, ప్రభుత్వం కేవలం 6612 ఉపాధ్యాయ పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. టెట్ నిర్వహించిన తర్వాత మూడు నెలల వరకు డీఎస్సీ నిర్వహించడం సాధ్యం కాదన్నారు. నాయకులు రఘురాం, అంజలి, ఆనంద్ పాల్గొన్నారు.

పశువులకు టీకాలు



జక్రాన్‌పల్లి: మండలంలోని నల్లగుట్ట తండాలో శుక్రవారం పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. సర్పంచ్ మూడ్ మోహన్‌నాయక్, శిరీష, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

బాల్కొండ: పద్మశాలీల శంఖారావం కార్యక్రమ వాల్‌పోస్టర్లను శుక్రవారం సంఘ సభ్యులు ముప్కాల్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే నెల 3న హైదరాబాద్‌లో నిర్వహించే పద్మశాలీల శంఖారావం కార్యక్రమానికి పద్మశాలీలు తరలిరావాలని కోరారు. సంఘ ప్రతినిధులు చిల్క గోపాల్, అరుణ్, రఘువీ, వెంకటరమణ, శ్రీమాన్, ప్రవీణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో పడకేసిన పారిశుధ్యం

- ధ్వంసమైన మరుగుదొడ్ల పైప్‌లైన్లు
- మంచినీటి కుళాయి వద్ద మురుగునీరు
- ఇబ్బందుల్లో రోగులు
- పట్టించుకోని అధికారులు



ఆస్పత్రి ఆవరణలో నిలిచిన మురికినీరు



పగిలిన పైపులైన్‌తో కిందపడుతున్న మురికినీరు

ఖలీల్‌వాడి: నగరంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో పారిశుధ్య లోపంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. అయినా ఆస్పత్రి అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. దీంతో ఆస్పత్రి ఆవరణ అపరిశుభ్రంగా మారుతోంది. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని ఏడు అంతస్తులతో 2013లో ఏర్పాటు చేశారు. నిత్యం వెయ్యికి పైగా రోగులు వస్తుంటారు. అంతేకాకుండా వివిధ అనారోగ్య సమస్యలతో 200 నుంచి 400 వరకు రోగులు అడ్మిట్ అవుతుంటారు. ఆస్పత్రిలోని వివిధ డిపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు ఏర్పాటు చేసిన పైపులైన్‌లు పగిలిపోయి ఈ ఏడు అంతస్తుల ఆద్దాల మేడకు పాకురు పట్టుకుంది. ఈ భవనం నుంచి వెళ్లే హాస్పిటల్ సిబ్బంది, రోగులు, రోగుల బంధువులు ఆటువైపు వెళ్లలాంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. పైపులైన్ పగిలిపోవడంతో బాత్‌రూమ్, మరుగుదొడ్ల నుంచి వచ్చే దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు.

అధ్వానంగా పరిసరాలు..

జీజీహెచ్ భవనానికి మూడు వైపుల పైపులైన్‌లను ఏర్పాటు చేశారు. ఈ పైపులైన్‌లు పగిలిపోయి దుర్వాసన వెలువడుతుంది. అయినా శానిటేషన్ సిబ్బంది పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. జీజీహెచ్‌కు వెళ్లే ద్వారం వద్ద రోగుల బంధువులకు ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంక్ వద్ద మురుగునీరు చేరడంతో నీటి కోసం వచ్చిన వారు ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా యార్డులలో మరుగుదొడ్ల వద్ద దుర్వాసన రావడంతో రోగులు, రోగుల బంధువులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఆస్పత్రి ఉన్నతాధికారులు స్పందించి పదేళ్లుగా ఉన్న పైపులైన్‌లను తొలిగించి, కొత్తవాటిని ఏర్పాటు చేయాలని, మురికినీరు రోడ్లపైకి రాకుండా ప్రత్యేక డ్రెయినేజీ ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు





నగరంలో ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వ్రతం నిర్వహిస్తున్న భక్తులు.. ఇందూరు తిరుమలలో..

నిజామాబాద్‌సిటీ/డిచ్‌పల్లి/మోపాల్(నిజామాబాద్ రూరల్): నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శుక్రవారం శ్రావణమాసం సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. జిల్లాకేంద్రంతోపాటు మోపాల్, డిచ్‌పల్లి సహా పలు మండలాలు, గ్రామాల్లో మహిళలు వరలక్ష్మి అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బంధువులను, స్నేహితులను పిలిచి పసుపు రాసి, వాయినాలు అందజేశారు. జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యాక పరమేశ్వరీ, లలితాదేవి, చక్రం గుడి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి కల్యాణం మండపంలో (పూలాంగ్‌చౌరస్తా), ఆర్యనగర్ శ్రీ వేంకటేశ్వర ఆలయాలలో, కోటగల్లి శ్రీ భక్త మార్కేండేయ స్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వత్రాలు నిర్వహించారు. శ్రావణ మాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు ఉంటాయని పురోహితులు తెలిపారు. సర్వమంగళ సంప్రాప్తి కోసం, సకల అభీష్టాలు, నెరవేరుతాయని, నిత్య సుమంగళిగా వర్ధిల్లుతామని నమ్ముతూ స్త్రీలు వ్రతాన్ని చేస్తారని వివరించారు.



నగరంలోని శ్రీ భక్త మార్కండేయ మందిరంలో..

కోత విధించిన వేతనాలు చెల్లించాలి



మేయర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖలీల్‌వాడి: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కోత విధించిన పారిశుధ్య డ్రైవర్ల వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం మేయర్ నీతూ కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మేడే కానుకగా పారిశుధ్య కార్మికులకు రూ.1000 వేతనాన్ని పెంచిందన్నారు. కానీ రెండు నెలలు మున్సిపల్ డ్రైవర్లకు చెల్లించి, మళ్లీ ఆ వేతనాలను రికవరీ చేయడం సరికాదన్నారు. మేయర్ స్పందిస్తూ ప్రభుత్వపరంగా కార్మికులకు అందాల్సిన వేతనాలను తప్పకుండా చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాయకులు భూపతి, సర్వేశ్, చిరంజీవి, మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలి



వరలక్ష్మి పూజ చేస్తున్న రెండో ఏఎన్‌ఎంలు

సుభాష్‌నగర్: రెండో ఏఎన్‌ఎంలను (ఈసీఐఎల్)లను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి వై ఓమయ్య డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఎన్‌ఎంలు చేపట్టిన సమ్మె శుక్రవారం పదోరోజు కొనసాగింది. సమ్మెలో భాగంగా కలెక్టరేట్ ఎదుట వారు వరలక్ష్మి వ్రతం చేస్తూ నిరసన తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఏఎన్‌ఎంల సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు హన్మండ్లు, భాగ్యమ్మ, సంధ్యారాణి, మంజుల, రాణి, మహేశ్వరి, కళావతి, వసంత, సుజాత, భాగ్యలక్ష్మీ, జమున, స్వరూప, విజయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ అర్వింద్ జన్మదిన వేడుకలు



సుభాష్‌నగర్: నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి జన్మదిన వేడుకలు అర్బన్ నియోజకవర్గంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో సుమారు 300 మందికి పండ్లు, నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. నాయకులు పోతన్‌కర్ లక్ష్మీనారాయణ, పంచరెడ్డి లింగం, నాగోళ్ల లక్ష్మీనారాయణ, గడ్డం రాజు, పుట్ట వీరేందర్, మాస్టర్ శంకర్, పంచరెడ్డి శ్రీధర్, ఇల్లెందుల ప్రభాకర్, గోపిడి వినోద్‌రెడ్డి, భరత్ భూషణ్, పవన్, హరీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి: మండల కేంద్రంలో ఎంపీ అర్వింద్ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రితోపాటు నిరుపేద కుటుంబాలకు పండ్లను పంపిణీ చేశారు.

దేశాభివృద్ధి మోదీతోనే సాధ్యం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): పీఎం మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని అస్సాం రాష్ట్ర ఎమ్మెల్యే తరంగ గొగొయి పేర్కొన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మోపాల్‌లో పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమన్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు దినేష్ కులాచారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుందన్నారు. ప్రజలు బీజేపీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. నాయకులు గద్దె భూమన్న, పద్మారెడ్డి, నక్క రాజేశ్వర్, ద్యాప రవి, రాజశేఖర్‌రెడ్డి, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పీజీ పరీక్షలు

తెయూ(డిచ్‌పల్లి): టీయూ పరిధిలో కొనసాగుతున్న పీజీ, బీఈడీ, ఎంఈడీ సెమిస్టర్ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగినట్లు కంట్రోలర్ ప్రొఫెసర్ ఎం.అరుణ తెలిపారు. ఉదయం నిర్వహించిన పీజీ 2వ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షల్లో 1007 మంది విద్యార్థులకు 918 మంది హాజరైనట్లు కంట్రోలర్ తెలిపారు. బీఈడీ 3వ సెమిస్టర్ పరీక్షలకు 37 మందికి 4గురు, ఎంఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలకు 36 మందికి ఒకరు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. పీజీ 6వ సెమిస్టర్ పరీక్షలకు విద్యార్థులందరూ హాజరైనట్లు తెలిపారు.

నియామకం

నిజామాబాద్‌నాగారం: తెలంగాణ బీసీ యువజన సంక్షేమ సంఘం నగర అధ్యక్షుడిగా విష్ణు నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ ఆయనకు నియామకపత్రం అందజేశారు. నరాల సుధాకర్, బుస్స ఆంజనేయులు, ధర్మనం దేవేందర్, శ్రీలత, విజయ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం నగరంలో కరెంట్ కోత విధిస్తున్నట్లు నగర ఏడీఈలు చంద్రశేఖర్, తోట రాజశేఖర్ ఒక ప్రకటనలోతెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. నగరంలోని పవర్ హౌస్, తిలక్‌గార్డెన్, వినాయక్‌నగర్, బోర్గం, దుబ్బ, ముబారక్‌నగర్, సుభాష్‌నగర్, అర్సపల్లి, మిర్చికాంపౌండ్,న్యూ హౌసింగ్‌బోర్డు, గూపన్‌పల్లి సబ్‌స్టేషన్‌ల పరిధిలో ఉన్న కాలనీల్లో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

ఏసీపీ విచారణ

ధర్పల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏసీపీ కిరణ్ కుమార్ శుక్రవారం విచారణ చేపట్టారు. మండల కేంద్రంలోని ఓ తండాకు చెందిన వివాహితపై ఎంపీడీవో నటరాజ్ అత్యాచారానికి పాల్పడడంతో బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. సిబ్బందిని పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఏసీపీ వెంట సీఐ సైదా, ఎస్సై వంశీకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,950	వెండి (కిలో)	77,700
22 క్యారెట్స్	56,250	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	40	60	దోసకాయ	15	30
దొండకాయ	25	40	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	50	70	గోబిగడ్డ	18	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	40	60	బీట్‌రూట్	35	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	30	50
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

సాదాసీదాగా మండల సమావేశం



ఇందల్వాయి: మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. ఎంపీపీ రమేష్ నాయక్ ఆధ్యక్షతన సమావేశం నిర్వహించగా, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు గైర్హాజరు అయ్యారు. మిషన్ భగీరథ, మనఊరు మనబడి పనుల్లో లోపాలపై పలువురు ప్రజాప్రతినిధులు అధికారులను ప్రశ్నించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను అధికారులు వివరించారు. ఎంపీడీవో రాములు నాయక్, వైస్ ఎంపీపీ అంజయ్య ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 గాండివధారి అర్జున(తెలుగు)-10.40 1.30,4.30,7.30,10.30
- స్క్రీన్-2 కింగ్ ఆఫ్ కొత్త (తెలుగు)-9.50,4.15; జైలర్(తెలుగు)-1.05 7.35; గదర్-2(హిందీ)- 10.45
- స్క్రీన్-3 బెదురులంక(తెలుగు)-10.40; డ్రీమ్ గర్ల్-2(హిందీ)-1.40, 4.25, 10.25; కింగ్ ఆఫ్ కొత్త(తెలుగు)-7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 కోక్(తెలుగు)- 10.05; గాండివధారి అర్జున(తెలుగు)-1.40 4.40,7.40,10.40
- స్క్రీన్-2 జైలర్(తెలుగు)- 12.00 10.00; గదర్-2(హిందీ)-3.25; డ్రీమ్‌గర్ల్(హిందీ)-7.00
- స్క్రీన్-3 గాండీవధారి అర్జున(తెలుగు)-9.50; డ్రీమ్ గర్ల్-2(హిందీ)-12.50; కోక్(తెలుగు)-3.50 10.20
- స్క్రీన్-4 డ్రీమ్ గర్ల్-2(హిందీ)-10.20 10.30; అఖిలా(హిందీ)-4.30; బెదురులంక-2012(తెలుగు)-1.20 7.20

- **దేవి** గాండివధారి అర్జున(తెలుగు)
- **నటరాజ్** బెదురులంక(తెలుగు)
- **లలితామహల్** కింగ్ ఆఫ్ కొత్త(తెలుగు)
- **విజయ్** జైలర్(తెలుగు)

సంక్షిప్తం

స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం



నిజామాబాద్‌నాగారం: ఆజాదీకా అమృత్ కార్యక్రమంతో పాటు మేరీ మిట్టి మేరీ భారత్‌లో భాగంగా స్వాతంత్ర సమరయోధులు, వారి కుటుంబాలకు సన్మాన కార్యక్రమాన్ని మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మేయర్ నీతూకిరణ్, కమిషనర్ మంద మకరందు ఆధ్వర్యంలో ఐదుగురు స్వాతంత్ర్య సమరయోధులను, కుటుంబ సభ్యులను సత్కరించారు. అంతకుముందు గాంధీచౌక్‌లో ఉన్న అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించారు.

నీట్ ర్యాంకర్‌కు సత్కారం

డిచ్‌పల్లి: మండలంలోని ఏడో బెటాలియన్‌లో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న నాగమణి, సత్యనారాయణ దంపతుల కూతురు శ్రీహర్షిత నీట్ ఫలితాల్లో స్టేట్ లెవల్ 281, నేషనల్ లెవల్‌లో 10788 ర్యాంకు సాధించి, హైదరాబాద్‌లోని గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు పొందింది. ఈసందర్భంగా శుక్రవారం శ్రీహర్షితను కమాండెంట్ బి.రాంప్రకాష్ సన్మానించారు.

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల విద్యార్థిని సింధు నీట్‌లో ఉత్తమ మార్కులు సాధించి, ఎంబీబీఎస్ సీటు పొందింది. ఈసందర్భంగా శుక్రవారం ప్రిన్సిపాల్ బి.సంగీత, ఆర్‌సీవో అలివేలు, ప్రిన్సిపాల్ సంగీత, అధ్యాపకులు అభినందించారు.

తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ

జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎంపీపీ కుంచాల విమలరాజు శుక్రవారం భూమి పూజ చేశారు. సర్పంచ్ సురేష్, ఉపసర్పంచ్ భూమేశ్వర్, ఎంపీటీసీ సంకెపల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన వైద్య పరికరం ప్రారంభం

నిజామాబాద్ రూరల్: మండలంలోని నాగారం వద్ద గల మేఘన దంత వైద్య కళాశాలలో శుక్రవారం కోన్‌బీమ్ కంప్యూటెడ్ టోమోగ్రఫీ పరికరాని ప్రముఖ రేడియేషన్ క్యాన్సర్ నిపుణులు ప్రద్యుమ్నరెడ్డితో కలిసి మేఘన దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రతాప్‌కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యశాల వైద్యులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ్‌పల్లి వాసికి ఉత్తమ సేవా అవార్డు

జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి గ్రామానికి చెందిన కొప్పు రాజేందర్ (సోషల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మండల ఎడ్యుకేషన్ సెల్ చైర్మన్)కు ఉత్తమ సేవా అవార్డు లభించింది. కౌన్సిల్ సౌత్ ఇండియా వర్కింగ్ చైర్మన్ డాక్టర్ గంప హనుమాగౌడ్, తెలంగాణ స్టేట్ డైరెక్టర్ మాలెపు నారాయణ పాటు అవార్డును అందజేశారు.

సెల్‌ఫోన్ల అందజేత

ఖలీల్‌వాడి: ఇటీవల పలువురు బాధితులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్‌కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో అందజేశారు. సుమారు 35మందికి సెల్‌ఫోన్‌లు అందించామని వీటి విలువ సుమారు రూ.6 లక్షలు ఉంటుందని అదనపు డీసీపీ జయ్‌రామ్, ఏసీపీ కిరణ్‌కుమార్ తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు, ఎస్‌హెచ్‌వో విజయ్ బాబు, హెడ్ కానిస్టేబుల్ యాకుబ్‌అలీ ఉన్నారు.

ప్రేమ్‌లాల్‌కు సర్వేపల్లి పురస్కారం

నిజామాబాద్ సిటీ: జిల్లాకు చెందిన ప్రముఖ కవి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రేమ్‌లాల్ సర్వేపల్లి రాధకృష్ణ పురస్కారానికి ఎంపికైనట్లు అర్పిత నిర్వాహకుడు డాక్టర్ గణపళ్ల విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రేమ్‌లాల్ చేస్తున్న కృషికి ఈ పురస్కారం లభించినట్లు తెలిపారు. వచ్చేనెలా సెప్టెంబర్ 11న హైదరాబాద్‌లో తెలుగు విశ్వవిద్యాలయంలో ఈ పురస్కారం అందుకోనున్నారని వెల్లడించారు.

ప్రసాదాల వేలంపాట

నిజామాబాద్ సిటీ: నగరంలో జెండా బాలాజీ మందిరంలో శుక్రవారం ఆలయ చైర్మన్ జాలిగాం గోపాల్, ఈవో వేణుల ఆధ్వర్యంలో లడ్డు, పులిహోరా ప్రసాదాల వేలంపాట పూర్తయింది. రానున్న జెండా జాతర ఉత్సవాలు 15 రోజులు, ముక్కోటి ఏకాదశి పర్వదినం ఒక రోజు నిమిత్తం మొత్తం 16రోజులకుగాను ఈ వేలం నిర్వహించారు. తమ్మిశెట్టి సత్తయ్య రూ. 65వేలకు వేలం దక్కించుకున్నారు.

ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం



ఇందల్వాయి: హైదరాబాద్ నుంచి నిజామాబాద్‌కి వస్తున్న ఎమ్మెల్సీ కవిత, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం స్వాగతం పలికారు.ఆకుల లలిత, ఎంపీపీ రమేష్ నాయక్, దాసు ఉన్నారు.

నిజామాబాద్ అదనపు డీసీపీగా వేణుగోపాల్‌రెడ్డి

ఖలీల్‌వాడి: నిజామాబాద్ అదనపు డీసీపీగా వేణుగోపాల్‌రెడ్డిని నియమిస్తూ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ ఉత్తర్వులు శుక్రవారం రాత్రి జారీ చేశారు. జిల్లా సైబర్ క్రైంలో ఆయన పనిచేయనున్నారు.

ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

నవీపేట: ఈనెల 26 నుంచి రెండు రోజుల పాటు జరిగే ప్రత్యేక ఓటు హక్కు నమోదులో నూతన ఓటర్లు పేర్లు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ధన్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 1 నాటికి 18ఏళ్లు నిండబోయే యువతీయువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

క్రీడాసమస్యలు పరిష్కరించండి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో నెలకొన్న క్రీడాసమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నూతనంగా నియామకమైన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ డైరక్టర్ బాలకిషన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని డైరక్టర్ బాలకిషన్ తెలిపారు. నాయకులు శివసాయి, అక్షయ్, ఆకాష్, మోహిత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీపీ మండల్ జయంతి

తెయూ(డిచ్‌పల్లి): సామాజిక సమానత్వ సాధకుడు బీపీ మండల్ జయంతి వేడుకలను శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. బీపీ మండల్ చేసిన సిఫార్సులన్నింటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేష్, సాయి అనిల్‌నంద, సాయిపవన్, రాజు, నిఖిల్, శివ పాల్గొన్నారు.